

# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 7 | మే | 2025 | పేజీలు: 5



స్వయం ఉపాధికి కార్యాచరణ

## వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి

3

# ప్రతి ఒక్కరికి విద్యను అందించడమే ఉల్లాస్ లక్ష్యం

### జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరికి విద్యను అందిం చడమే ఉల్లాస్ కార్యక్రమం ల క్ష్యమని జిల్లాలో ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా, పక డ్బందీగా నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు.స్కూల్ ఎడ్యుకేషన్ ఓపె న్ స్కూల్స్ (టాస్ ) ద్వారా నా ణ్యమైన విద్య కోసం ప్రభుత్వ కార్యక్రమాలు సొసైటీలో అంద రికీ జీవితకాల అభ్యాసాన్ని ప్రో త్సహించడం (ఉల్లాస్- వయో జన విద్య) సెర్ప్-సూచనలు కా ర్యాచరణ ప్రణాళిక కోసం మా ర్గదర్శకాలతో కన్వర్జెన్స్ మీ టింగ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన సంబంధిత విద్యా శాఖ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమా వేశం నిర్వహించారు. తెలంగా ణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టా స్) వయోజన విద్య కింద ఉ ల్లాస్ ప్రోగ్రామ్ ద్వారా నాణ్య మైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు 2025-26 విద్యా సం వత్సరానికి ప్రత్యేకంగా ఎస్సె స్సి కోర్సు కోసం 14o వయస్సు గల పాఠశాల డ్రాపౌట్‌లు, ఇం టర్మీడియట్ కోర్సు కోసం 15o వయస్సు గల కళాశాల డ్రాపౌ ట్‌లు ఉల్లాస్ ప్రోగ్రామ్‌లో 15o వయస్సు గల అక్షరాస్యులు న మోదు చేయడాన్ని లక్ష్యంగా చే సుకుని అభ్యాసకుల నమోదు ను గణనీయంగా పెంచడం ల క్ష్యంగా జిల్లాలో ఈ కార్యక్రమా న్ని పకడ్బందీగా చేపట్టాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. క్షేత్ర స్థాయిలో కార్యాచ రణ ప్రణాళికను అమలు ..మిగతా 2లో

27 ఆటోలు చోరీ చేసిన అంత రాష్ట్ర

## దొంగల ముఠా అరెస్ట్



ఆటోల ఇంజన్ నంబర్, చెస్సి స్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్‌లు తీసివేసి నఖిలీ నంబర్ లు
బి గించి అమ్మడానికి యత్నిం చిన దొంగల ముఠా
ఐదుగురు ఆటో దొంగల ముఠా సభ్యుల అరెస్ట్, ఇద్దరు పరారి
27 లక్షల విలువ చేసే 27 ఆ టోలు,5 సెల్ ఫోన్ లు స్వాధీ నం
ఏడుగురు ఇతరులపై ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
పరారీలో ఉన్న ప్రధాన సూత్ర ధారులు
పట్టుకోవడానికి డిఎస్పి అద్వ ర్యంలో ప్రత్యేక బృందాలు
ఆటో నంబర్లు, ఇంజన్ నెంబ ర్లు, చేసేస్ నెంబర్లు మార్పు చే సి ఆటోల విక్రయానికి పన్నా గం
ప్రజలు ఆటోలు కొనుగోలు చే సే ముందు సరైన జాగ్రత్తలు పా టించాలి
విలేకరుల సమావేశంలో వివ రాల ను వెల్లడించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

2



వ్యక్తిత్వ వికాసానికి

## వేసవి శిబిరాలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** వ్యక్తిత్వ వికాసానికి వేసవి శిబిరాలు ఎంతో దోహదపడ తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. యంగ్ ఇం డియా సమ్మర్ క్యాంప్స్-హై స్కూల్స్ జిల్లాలో నిర్వహణ పై కలెక్టరేట్ సమావేశ మందిరం లో మంగళవారం ప్రత్యేక స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వేసవి శిబిరం ఏ ర్పాటుకు, వ్యక్తిత్వ వికాసానికి ఒక అవకాశం అని,తదితర వేసవి శిబిరాలు ఎంతో ఉప యోగపడతాయని ఇది వారికి ఎలాంటి ఒత్తిడి లేకుండా ఇంట రాక్ట్ అవ్వడానికి, ఆత్మపరిశీ లన చేసుకోవడానికి, నేర్చు కో వడానికి మరీ ముఖ్యంగా, ఇది వారికి సామాజిక, భావోద్వేగ అభిజ్ఞా నైపుణ్యాలను పొంద డంలో సహాయపడుతుందని కలెక్టర్ తెలిపారు.

**యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపుల ప్రయోజనాలు:**

జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, స్వాతంత్ర్య ..మిగతా 2లో



# వ్యక్తిత్వ వికాసానికి వేసవి శిబిరాలు

**మొదటి పేజీ తరువాయి...**

వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహిస్తుంది.ఆడ టానికి సమయం ఇస్తుంది. టీ చర్స్ టీమ్ వర్క్ స్థితి స్థాపక తను బోధిస్తుంది.ప్రకృతితో సంబంధాన్ని ప్రోత్సహిస్తుంది.

### ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

ఆరోగ్యకరమైన జీవనానికి మద్దతు ఇస్తుంది. స్నేహాలను పెంపొందిస్తుంది. తేడాలను గౌ రవించడం పిల్లలకు నేర్పు తుంది. పిల్లలను మేథో నిమ గ్నమై ఉంచుతుంది. గాడ్జెట్ ల కు దూరంగా ఉండండి.

### ఆదిలాబాద్ జిల్లాకు ప్రతి పాదన

ఆదిలాబాద్‌లో ప్రస్తుతం ఉన్న 30 ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతు న్న చిన్నారుల కోసం వేసవి శిబిరాలు నిర్వహించాలని యోచిస్తోంది.

### ఉన్నత పాఠశాలల ఎంపికకు కారణం:

ఉపాధ్యాయుల లభ్యత, అ డ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు రుసుము వసూలు చేయడం, ఉత్తీర్ణులైన విద్యార్థులకు టిసి, స్టడీ సర్టిఫికేట్లు జారీ చేయడం మొదలైన వాటికి సంబంధిం చిన పనులను చూసేందుకు అన్ని ఉన్నత పాఠశాల హెచ్ ఎంలు, పరీక్షా శాఖను చూసే ఒక ఉపాధ్యాయుడు ఎస్ ఎస్ సి ఫలితాలు వెల్లడైన తర్వాత వేసవిలో తప్పనిసరిగా పాఠశా లకు హాజరు కావాలి.

### పిల్లల భద్రత

6వ తరగతి నుండి 9వ తరగ తి వరకు ఉన్న పిల్లలు పెద్ద వా రైనందున, వారు ఆరోగ్య సమ స్యలకు గురయ్యే అవకాశం త క్కువ అందువల్ల ప్రాథమిక తరగతులతో పోల్చితే తక్కువ ప్రమాదం ఉంటుంది. ఇక్కడ పిల్లలు వేడి వేసవిలో శిబిరం లో గంటలను నిర్వహించలేరు.

### సంతృప్త మోడ్

మొత్తం 30 ఉన్నత పాఠశాల ల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌ని నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నామని, ఇక్కడ మొత్తం జిల్లా కవర్ చేయబడు తుందని, అది సంతృప్త మోడ్ లో ఉంటుందని డీఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### కార్యాచరణ ప్రణాళిక

మొత్తం ఉన్నత పాఠశాలలు (జడ్ పి/ప్రభుత్వ నిర్వహణ):

ఈ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న మొత్తం విద్యార్థు లు: 3000 ప్రతిపాదిత షెడ్యూ ల్ మే 5 నుండి మే 20 వరకు (15 రోజులు)లక్ష్య సమూహం: 6వ తరగతి నుండి 9వ తరగ తి విద్యార్థులు (ఆసక్తి ఉన్న విద్యార్థులు)పర్యవేక్షణ: ఉన్నత పాఠశాల ఎచ్ ఎం, ఒక సీనియ ర్ ఉపాధ్యాయుడు ఉంటారని, సమయాలు: ప్రతి రోజు 7.00 ఏఎం నుండి 10.00 ఎఎం/ 8.00 ఎఎం,%వీ% 11.00 ఎ ఎం వరకు ఉంటుంది అని తెలియ జేశారు.

### ఆపరేటింగ్ విధానం

అన్ని హైస్కూల్ ఎచ్ ఎంలు, పరీక్షా బ్రాంచ్‌ను చూసే ఒక సీనియర్ ఉపాధ్యాయుడు పై కా ర్యక్రమాలకు తప్పనిసరిగా హా జరు కావాలని అన్నారు.కనీస గౌరవ వేతనం 3000తో ఎఎ పిసి సహాయంతో బలం ఆధా రంగా ఒక వాలంటీర్‌ని నియ మిస్తారు అని తెలిపారు. ముఖ్యమైన ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగ్‌లతో సహా రోజువారీ కార్యకలాపాలపై ఎచ్ ఎం ద్వా రా డాక్యుమెంటేషన్ సిద్ధం చే యాలని సూచించారు.వేసవి శిబిరానికి హాజరయ్యే విద్యార్థు లందరికీ ఎండీఎం అందించాల న్నారు.రోజువారీ హాజరును ప్ర త్యేక హాజరు రిజిస్టర్ ద్వారా క్యాప్చర్ చేయాలని అన్నారు. వేసవి శిబిరంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,పాఠశాలను పరి శుభ్రమైన సురక్షితమైన వా తావరణంతో ఉంచాలని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరికి విద్యను అందించడమే ఉల్లాస లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

చే యడానికి జిల్లా కలెక్టర్ అధ్య క్షతన జిల్లా విద్యాశాఖ అధి కారి కన్వీనర్‌గా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు లో వయో జన విద్యాశాఖ అధికారులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా పరిషత్, జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ/జిల్లా మహిళా సమాఖ్య (స్వయం-సహాయక సంఘాలు) ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. కార్యాచరణ స్థాయిలో, మండల, క్లస్టర్ గ్రా మ స్థాయిలలో సంబంధిత ప్ర తినిధులు, అట్టడుగు స్థాయి లోని ఎస్ ఎచ్ జి లతో పాల్గొం టారు. నిర్ణీత లక్ష్యాలను సా ధించడంలో సమన్వయ ప్రయ త్నాలను నిర్ధారించడానికి సం బంధిత శాఖల అధికారులతో కమిటి ఏర్పాటు చేయడం జరి గిందని అన్నారు.జిల్లా విద్యా అధికారులు, వయోజన విద్యా శాఖ అధికారులు , జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డిఏ) ప్రతినిధులు జిల్లా స్థాయిలో శి క్షణా కార్యకలాపాలకు నాయ కత్వం వహించగల తగిన రిసో ర్స్ పర్సన్‌ల ను గుర్తించి, వారి కి శిక్షణ ఇప్పించి మాస్టర్ ట్రై నర్లుగా నియమించాలని తెలిపారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(దూరవిద్యా విధానం లో)అడ్మిషన్స్ ప్రారంభం.

### పదవ తరగతి (ఎస్ ఎస్ సి)

14 సంవత్సరాలు నిండి బడి మధ్యలో మానివేసిన వారికి, చదువుకు దూరమైన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణావకాశం.

### ఇంటర్మీడియట్

10వ తరగతి పూర్తి చేసి, 15 సంవత్సరాలు నిండిన అంద రూ ఇంటర్మీడియట్ చదువుకు నే అవకాశం.

కళాశాల చదువు మానివేసిన వారికి ఇంటర్మీడియట్ ఫెయి ల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే గొప్పఅవ కాశం.మహిళలకు, పలురకాల వృత్తుల్లో, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్ర జాప్రతినిధులకు, వివిధ సం ఘాల సభ్యులకు, సామాజి కంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సువర్ణావకాశం.

తల్లిదండ్రులు, ఉపాధ్యా యు లు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్, గ్రామసర్పంచ్ లు, ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ అధికారు లు, మహిళా సంఘాలు, స్వ చ్ఛంద సంస్థలు, మనందరం సంయుక్తంగా కలసి ఓపెన్ స్కూల్ లోని పలుకోర్సుల్లో నమోదు కార్యక్రమాన్ని విజ యవంతం చేద్దాం అని అన్నా రు.

### వెసులుబాటు

సార్వత్రిక దూర విద్యా విధా నం.ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ.ప్రవేశ అర్హత: 10వ త రగతిలో నమోదుకు 31ఆగస్టు 2024 నాటికి 14 సంవత్సరా లు నిండి ఉండాలి. గరిష్ఠ వ యోపరిమితి లేదు.

ఇంటర్మీడియట్లో నమోదుకు 31 ఆగస్టు 2024 నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి లేదు.10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

### మాధ్యమాల ఎంపిక :

తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉ ర్దూ మాధ్యమాలలో ఏదైన ఒక మాధ్యమం. ఓపెన్ స్కూల్లో10 వ తరగతి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ మాధ్యమాలలో ఏదైన ఒక మాధ్యమంలో ఇం టర్మీడియట్ చదువవచ్చు.

### విషయాల ఎంపిక :

సబ్జెక్టు (విషయాల ఎంపిక లో అ భ్యాసకుడికి పూర్తి స్వేచ్ఛ ఉంది. ఉన్నత చదువులు చ దవాలనుకునేవారు తగిన సబ్జె క్టులు ఎంపిక చేసుకోవాలి.

అడ్మిషన్ పొందిన తర్వాత 5 సంవత్సరాలలో 9 పర్యాయా లు పరీక్షరాసే అవకాశం.

ప్రతి సంవత్సరం మార్చి / ఏప్రి ల్, అక్టోబర్ లో పరీక్షలు నిర్వ హించబడును.



### కనీస ఫీజుతో అడ్మిషన్లు

ఎస్.ఎస్.సి. ఫీజు వివరాలు: రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 150/- అందరికి)స్త్రీలు, ఎస్.సి., ఎస్. టి., బి.సి., మైనారిటీలు, ది వ్యాంగులకు, మాజీ సైనిక ఉ ద్యోగుల పిల్లలకు అడ్మిషన్ లలో రాయితీ కలదు. వీరి ఫీజు రూ.1000/- మాత్రమే. ఓపెన్ కేటగిరి పురుషులకు రూ.1400/-

### ఇంటర్మీడియట్ ఫీజు వివరాలు:

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 300/-

స్త్రీలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలు, దివ్యాం గులకు (డిసేబుల్), మాజీ సై నిక ఉద్యోగుల పిల్లలకు అడ్మి షన్ లలో రాయితీ కలదు. వీరి ఫీజు రూ. 1200/- మాత్రమే. ఓపెన్ కేటగిరి పురుషులకు రూ. 1500/-టిజి ఆన్ లైన్ లో నమోదు చే సుకునే అవకాశం కలదు.ఈ సదవకాశం ను ఉప యోగించుకొని విద్యావంతులు కావాలని 'ఓపెన్ స్కూల్' ఆ కాంక్ష అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్, డిఐఈఓ గణేష్, సంభందిత జిల్లా అధికారులు, ఉపాద్యాయులు, ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతిలో మండల టాపర్ విద్యార్థికి ఘన సన్మానం

**కార్తీక్ నూ ఆధర్శంగా తీసుకోవాలని పలువురి ప్రశంస**

**వాంకిడి, మే 06( ప్రజా జ్యోతి )** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్ గా నిలిచిన సరాండి గ్రామానికి చెందిన జాడీ గోపాల్ లక్ష్మీబాయిల తనయుడు జాడి కార్తిక్ ను మంగళవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్ లో బౌద్ధ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన కార్తీక్ చదువుపై మక్కువతో మండల టాపర్గా నిలిచారని ఇతనిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. మారుమూల గ్రామమైన సరాడి నుంచి రోజు పాఠశాలకు 6 కిలో మీటర్లు నడిచి వచ్చి చదువులో రాణించడం అభినంద నీయమని ఆయన అన్నారు. 600 మార్కులకు గాను 513 మార్కులు సాధించి మండలంలో టాపర్గా నిలిచిన జాడి కార్తీక్ సాటి విద్యార్థులకు ఆదర్శనీయమని పలువురు బౌద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు కొనియాడారు. కార్తీక్ ఉన్నత చదువుల కోసం బౌద్ధ సమాజం ఆయన వెంట ఉంటుందని అన్నారు. తల్లిదండ్రుల పేరును నిలబెట్టడానికి, తాము అనుభవిస్తున్న కష్టాల నుండి గట్టెక్కాలంటే చదువు ఒక్కటే పరిష్కార మార్గం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే,ఆర్గనైజర్ విజయ్, మండల అధ్యక్షులు జయరాం ఉప్రే, అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, సమతా సైని దళ్ జిల్లా ఇంచార్జ్ దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం బాబురావు, శ్యామ్ రావు (లాహుజి )రోషన్ ఉప్రే, నాగ్ సేన్,బలవంత, మహేష్, జైపాల్ ,దిలాజి, పెంటు, శివాజీ, అన్నారావు, శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సమ్మె వాయిదా

**సంతోషం వ్యక్తం చేసిన మహిళ ప్రయాణికులు**

**ఖానాపూర్ మే 6( ప్రజా జ్యోతి)** నేటి నుండి జరిగే ఆర్టీసీ సమ్మె (బస్సుల బంధు ) వాయిదా వేయడంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని మహిళా ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తీర్థయాత్రలతో పాటు అన్ని రకాల కార్యక్రమాలకు బంధు వర్గాలకు సంతోషంగా ఉచితంగా ప్రయాణిస్తున్నామని అన్నారు ఈ ధర్మిల ఆర్టీసీ సమ్మె తో బస్సులు బంద్ అవుతాయి అన్న ఆందోళన చెందామని ప్రస్తుతం ఈ నెల ఆఖరి వరకు పెళ్లిళ్లపేరంటాలుతో పాటు శుభ రోజులు ఉండడం వల్ల దేవాలయాల తీర్థయాత్రలో దైవదర్శనాలకు సులువుగా వెళ్లగలుగుతున్నామని ఈ ప్రాంతంలోని పక్క జిల్లాలలోగల ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దుబ్బ రాజేషుడు చదువుల తల్లి సరస్వతి కదిలే పాప హరేశ్వరం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనాలు సులువుగా బస్సు ప్రయాణంలోఉచితంగా చేసుకొని తిరుగు ప్రయాణం అవుతున్నామని ఒకేసారి ఆర్టీసీ సమ్మె అనడంతో ఈ అవకాశాలు కోల్పోతావేమో అన్న ఒక ఇంత బాధ తీరిపోయినట్లు అయిందని మహిళలు వ్యాఖ్యానించారు తెలంగాణ సర్కార్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆర్టీసీ మంత్రి పొన్నాల ప్రభాకర్ సత్వర చర్యలే ఆర్టీసీ కార్మిక సమ్మె వాయిదా పడడం జరిగిందని అన్నారు మండుటెండల్లో ఆర్టీసీ సమ్మె బస్సులు బంద్ అవుతే పల్లె ప్రాంతాల నుండి పట్నాల వరకు ప్రయాణికులకు ప్రైవేట్ వాహనాలు కిక్కిరిసిన ఆటోలతో అనేక ఇబ్బందులు కలిగి వే ప్రయాసలు కలిగేవని ప్రజలు వ్యాఖ్యానించారు

## గోదావరిలో ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు



**బాసర మే 6 (ప్రజా జ్యోతి)** బాసరలో గోదావరి నది వద్ద ఆత్మహత్యకు యత్నించిన నవీపేట మండలం కోస్లీ గ్రామానికి చెందిన రాథోడ్ లత (39)ను కాపాడిన కానిస్టేబుల్ మోహన్ సింగ్ ఇతర పోలీసులు. పోలీస్ స్టేషన్ తరలింపు.. కౌన్సిలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు.. అభినందించిన ఏ ఎస్పీ అవినాష్, ముధోల్ సిఐ మల్లేష్.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



**నార్నూర్ మే 06(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన పేదింటి ఆడబిడ్డ, తిరువన బాయి కుమార్తె వివాహానికి లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ 5000(ఐదు వేల రూపాయలు ) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన వస్త్రాలను అందజేశారు. అయన వెంట పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, సుల్తాన్ ఖాన్, శాంతరావ్ కర్మన్కార్, సుభాష్ రాథోడ్, అరవింద్ సూర్తికార్ కుటుంబ సభ్యులు బంధు మిత్రులు ఉన్నారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి సన్మానించిన బంజారా సంఘం నాయకులు



**నార్నూర్ మే 06(ప్రజా జ్యోతి)** బంజారా సమాజ ప్రజలను ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించుటకు, గిరిజన లంబాడ తండాలల్లో తన సొంత నిధులతో ఆలయాల ప్రాచీన ఆలయాలను అభివృద్ధి చేస్తూ నూతన ఆలయాలను నిర్మించుటకు నిధులను అందిస్తున్న బంజారా ముద్దు బిడ్డ, యువ నాయకుడు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లి ఆదిలాబాద్ జిల్లా బంజారా సమాజ నాయకులు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో లిబంజారా సమాజ నాయకులు సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్ , మాజీ ఎంపీపీ సజన్ లాల్ ఉన్నారు

### క్షేత్రస్థాయిలో అన్ని కోణాల్లో పరిశీలించి

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులను ఎంపిక చేయాలి





### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి అన్ని కో ణాల్లో విచారణ జరిపి ఇంది రమ్మ ఇళ్ల లబ్ధి దారులను అర్హు లను ఎంపిక చేయాలని అది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.పట్టణం లోని కే ఆర్ కే కాలని, రామ్ నగర్, భాగ్యనగర్ మున్సిపల్ పరిధి లో గల ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల దరఖాస్తులను క్షేత్ర స్థా యిలో ఎండను సైతం లెక్కచే యకుండా ప్రజావాణి లో వ చ్చిన ఫిర్యాదుల మేరకు విస్తృ తంగా ఇంటింటికీ వెళ్లి దరఖా స్తులను, చెక్ లిస్ట్ ను మంగళ వారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు.ఈ సందర్భంగా కె ఆర్ కె కాలనిలో 60 సంవ త్సరాలు గల సలీమ బేగం, షే ఖ్ పర్వీన్ , ఆర్ సి సి, ఖాన్ చో టిభి స్థలం సరిగా లేకపోవడం , అలాగే రాం నగర్, భాగ్యనగర్ లలో ఇంటింటికీ వెళ్లి ఆరా తీ శారు. ఈ సందర్భంగా ఇందిర మ్మ ఇళ్ల కు సంబంధించిన ప్రా థమిక జాబితాలో ఉన్న పేర్ల ను మరోసారి వెరిఫికేషన్ చే యాలని, అన్ని కోణాల్లో పరిశీ లించి లబ్ధిదారుల జాబితాల ను తయారు చేయాలని ము న్సిపల్ కమిషనర్ ను ఆదేశిం చారు. అంతకుముందు గూగు ల్ మీట్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్షించి ఈ సందర్భంగా మొత్తం అప్లికేషన్ ల ధృవీకర ణ 6886 పూర్తయిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు 6685 మం జూరు కోసం కలెక్టర్ లాగిన్ కి పంపబడిన మొత్తం దరఖాస్తు లు అని పేర్కొన్నారు.మొత్తం అప్లికేషన్‌లు ఎం సి, ఎంపిడిఓ 521లకి మార్చబడ్డాయి అని, 60 సంవత్సరాల కంటే ఎక్కు వ వయస్సు ఉన్నట్లు చూపు తోందని, సీఈఓ తెలిపారు.డూప్లికేట్ రేషన్ కార్డ్/ఆధార్ కార్డ్ రూఫ్‌ను ఆర్ సి సి స్లాబ్‌గా చూపిస్తూ, పైన పేర్కొన్న దర ఖాస్తులను కుటుంబంతో కలి సి 60 ఏళ్లు పైబడి ఉన్నట్లయి తే వాటిని ధృవీకరించాలని కలెక్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఇలాంటి వా టిని ఇళ్ల మంజూరుకు పరిగ ణిం చవచ్చునని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీ లించాలని ఆదేశించారు. వారు అర్హులని గుర్తిస్తే ప్రతిపాదనల్లో చేర్చాల ని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సీవీ యన్ రాజు, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వో, తదితరులు ఉన్నారు.




## స్వయం ఉపాధికి కార్యాచరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 6( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు చేసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకం పై ఆయా శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్‌లను సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి ఈ నెల 20 తేదీలోగా జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉన్న యూనిట్లను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనకు బ్యాంకులు వేగంగా స్పందించాలని, రోజువారి నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.అనంతరం మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఇప్పటి వరకు వాటి పరిశీలన స్థితి, బ్యాంకులవారీగా టార్గెట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎల్.డి.ఎం రాంగోపాల్, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు. ఎంపిడిఓలు, వివిధ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 6( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లాలోని పలు గ్రామాల్లో గల వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులను అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. లక్ష్మణచందా మండలంలోని ధర్మారం, లక్ష్మణచందా, రాచాపూర్, వడ్యాల గ్రామాలలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వరి కొనుగోలు చేయాలన్నారు. నిర్దేశిత తేమ శాతం వచ్చిన తరువాత మాత్రమే తూకం చేయాలని, ఒక్క గ్రాము కూడా అధికంగా తూకం చేయొద్దని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులకు టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి సరైన రికార్డు సిద్ధంచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక ఎమ్మెల్యే వైఖరితోనే పత్తి రైతుకి తీరని నష్టం

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత కా రణంగా పత్తి రైతులు నిలువు నా మోసపోయారని, స్థానిక ఎ మ్మెల్యే హస్తం తో ప్రయివేటు డీలర్లతో లోపాయికారి ఒప్పం దం కుదుర్చుకుని రైతులకు కు చ్చుటోపీ పెట్టారని మాజీ మం త్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అ ధ్యక్షులు జోగు రామన్న ఆరో పించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఆదిలా బాద్ ఎమ్మెల్యే వైఖరి పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రా ష్ట్రంలో మొత్తం 25 లక్షల మం ది పత్తి రైతులు సాగు చేసిన పత్తితో 49 లక్షల భేళ్ళు ఉత్ప త్తి అయ్యాయని, ప్రభుత్వ గ ణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఇందులో 41 లక్షల భేళ్ళు సిసిఐ ద్వారా ఖరీదు చే సినట్లు చెబుతున్నారని, మరో ఎనిమిది లక్షల భేళ్ళు ప్రయివే టు వ్యాపారులు కొనుగోలు చేసినట్లు లెక్కలు ఉన్నాయ న్నారు. అయితే సీసీఐ కేవలం ఆరున్నర లక్షల మంది రైతుల నుండే పత్తి కొనుగోలు చేసిన ట్లు ఉందన్నారు. దీపావళి పం డుగ రోజున హైదరాబాద్ లో కాంగ్రెస్ నేతలు, ప్రయివేటు వ్యాపారస్థులతో సమావేశమై రైతులను నిలువునా మోసం చేసే యత్నాలు ప్రారంభించార ని ఆరోపించారు. తాను గతం లోనే హెచ్చరించిన విధంగా స్థా నిక ఎమ్మెల్యే సైతం అందుకు సహకరించారని, తప్పుల తడ కగా ఉన్న లెక్కలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాల్సిన అవసరముందని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, అశోక్ స్వామి, అడప తిరుప తి, ఆలం, నరేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# డిఇఓ శ్రీనివాసరెడ్డిని అభినందించిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో విద్యను అభివృద్ధి కి విశేష కృషి చేస్తు న్న జిల్లా విద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీనివాస రెడ్డి ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభినందిం చారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాల లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యా బోధనకు కృషి చేస్తున్నందుకు గాను, ఇటీవల హైదరాబాదులో జరిగిన జిల్లా విద్యాశాఖ అధికారుల సమా వేశంలో ఆదిలాబాద్ జిల్లా వి ద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీని వాసరెడ్డి ని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సర్టి ఫికెట్ తో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మంగళవారం డీ ఈ వో ఏనుగు శ్రీనివాస రెడ్డిని జిల్లా లో విద్యాభివృద్ధికి ఆయన చే సిన కృషికి గాను ప్రత్యేకంగా అభినందించారు.

# మేడి వెంకటయ్య జ్ఞాపకార్థంగా సాయి భోజన్





### గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, మే 06(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కీర్తిశేషులు మేడి వెంకటయ్య జ్ఞాపకార్థంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నిత్య దాతలు మేడి పున్నం చెంద్రు,పుష్పలీల ఇచ్చిన ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు,రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ,బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి, డాక్టర్ పేరం రమేష్,కాడపాక మహేందర్ కోదాడ మల్లేష్ మరియు దాతలు,తదితరులు పాల్గొన్నారు.బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

### ఎమ్మెల్యే గడ్డం వినోద్

### కళాశాల డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి,మే 06(ప్రజాప్రతినిధి)** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేస్తున్న విద్యార్థులు చేరాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన అడ్మిషన్ల పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ మేరకు అధ్యాపక బృందం క్యాంప్ ఆఫీసుకు తరలి వెళ్ళింది.

### కొత్త కోర్సుల్ని సద్వినియోగం చేసుకోండి

అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. అర్హత, అనుభవజ్ఞులైన అధ్యాపకులు గల బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### దోస్త్ ద్వారా డిగ్రీ అడ్మిషన్లు

దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తమ కళాశాలలో అందిస్తున్న వివిధ కోర్సులు డిగ్రీ పూర్తి కాగానే ఉపాధి మార్గాలను చేరువ చేస్తాయని వివరించారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బొంకురి ప్రవీణ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు గజెల్లి మోహన్, డాక్టర్ కొండగొర్ల చంద్రశేఖర్, డాక్టర్ కంబాల మురళీకృష్ణ, అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క , టి ఎస్ కే సి ఫుల్ టైం మెంటార్ పులి సుమన్ పాల్గొన్నారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ని సంప్రదించాలని తెలిపారు.



# అమ్మ జ్ఞాపకార్థం కొడుకుల సేవలు

**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** బంజారా సాంస్కృతిక కార్యద ర్శి,కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ మాతృమూర్తి నాల్గవ పు ణ్యతిథిని పురస్కరించుకుని ఉట్నూరు ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం ఆమె కొడు కులు పలు సేవా కార్యక్ర మా లు నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా రిటైర్డ్ ఈఈ రాథోడ్ భీంరావ్ నాయక్ మాట్లాడు తూ తల్లితండ్రులను మించిన దైవం లేదని, వారి సేవలు అ మోఘం అని అన్నారు. బంకట్ లాల్ గత నాల్గు సంవత్సరాలు గా వారి మాతృమూర్తి స్వర్గీ య దేవకి బాయి పేరుతో ఫౌం డేషన్ స్థాపించి తనకు తోచిన సహాయం చేయడం వారిలో సే వాగుణానికి నిదర్శనం అని, వారు సమాజంలో రచనలతో, పాటలతో సమాజ సంస్కృతి ని జాగృతం చేస్తూ సేవా కార్య క్రమాలు చేయడం అభినందనీ యం అని తెలిపారు. ఈ సంద ర్భంగా వైద్య సేవలు అందిస్తు న్న డాక్టర్ మహేందర్ ని దేవకి యా సేవ పురస్కారంతో సన్మా నించారు, అదేవిధంగా డాక్టర్ తో పాటు పలువురిని శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద ర్, బంజారా రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ జాదవ్ ఇం దల్ సింగ్ బంజారా, కార్యదర్శి చవాన్ పరమేశ్వర్, జాదవ్ అ మర్ సింగ్, స్వర్గీయ దేవకి బా యి మనవళ్ళు యోగేష్, ఇంద్ర జిత్తు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** నేడు (7 బుధవారం) ఉద యం 9గంటలకు ఆదిలాబాద్ పట్టణం విద్యానగర్ లోని లోని విద్యుత్ తరంగిణి ఫంక్షన్ హా ల్లో ఆదిలాబాద్ అసెంబ్లీ ని యోజక వర్గ విస్తృతస్థాయి స మావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకట లో తెలిపారు. ఈ సమావేశా నికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, పరిశీలకులు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ నందన్, టీపీసీసీ కార్యదర్శి పరిశీకులు చిట్ల సత్యనారాయణ , మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాలచారి హాజరవుతున్నట్లు ఆయన తె లిపారు. నియోజక వర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కా ర్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యక్ర మానికి హాజరు కాగలరని ఆ యన ప్రకటనలో కోరారు.

# 27 ఆటోలు చోరీ చేసిన

# అంత రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**ఆటోల ఇంజన్ నంబర్, చెస్సి స్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ లు తీసివేసి నఖిలీ నంబర్ లు బి గించి అమ్మడానికి యత్నిం చిన దొంగల ముఠా**

**ఐదుగురు ఆటో దొంగల ముఠా సభ్యుల అరెస్ట్, ఇద్దరు పరారి**

**27 లక్షల విలువ చేసే 27 ఆ టోలు,5 సెల్ ఫోన్ లు స్వాధీ నం**

**ఏడుగురు ఇతరులపై ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**పరారీలో ఉన్న ప్రధాన సూత్ర ధారులు పట్టుకోవడానికి డిఎస్పి అద్వ ర్యంలో ప్రత్యేక బృందాలు**

**ఆటో నంబర్లు, ఇంజన్ నెంబ ర్లు, చేసేస్ నెంబర్లు మార్పు చే సి ఆటోల విక్రయానికి పన్నా గం**

**ప్రజలు ఆటోలు కొనుగోలు చే సే ముందు సరైన జాగ్రత్తలు పా టించాలి**

**విలేకరుల సమావేశంలో వివ రాల ను వెల్లడించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా పోలీసులు మరో దొంగల ముఠాను అరెస్టు చేశారు ఆటోలు దొంగ లిస్తూ వి క్రయిస్తున్న ఓ ముఠాను అదు పులోకి తీసుకున్నారు. జల్సా లకు అలవాటు పడి ఒక ము ఠాగా ఏర్పడి ఆటోలను నంబర్ మార్పిడి చేసిస్ మార్పిడిలు చేసి విక్రయించే మూఠాను చా కచక్యంగా వ్యవహరించి అదు పులోకి తీసుకున్నారు. 27 ఆ టోలు దొంగలించిన ఈ అంతః రాష్ట్ర దొంగల ముఠాను ఆది లాబాద్ పోలీసులు అరెస్టు చే శారు. ఆటోల ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్, రిజిస్ట్రేషన్ నం బర్ లు తీసివేసి నకిలీ నంబర్ లు బిగించి అమ్మడానికి ఎత్తిం చిన ఆ దొంగల ముఠాను చాక చక్యంగా పోలీసులు పట్టుకు న్నారు. ఐదుగురు దొంగల ము ఠా సభ్యులు అరెస్ట్ కాగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ప రారీలో ఉన్న ఇద్దరు దొంగల కో సం ఆదిలాబాద్ డిఎస్పీ ఆధ్వ ర్యంలో ఓ ప్రత్యేక బృందాన్ని ఏ ర్పాటు చేసి గాలిస్తున్నట్లు జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ వె ల్లడించారు. ఆటో నంబర్లు ఇంజన్ నెంబర్లు చేసేస్ నంబర్లు మార్పు చేసి ఆటోల ను విక్రయించడానికి ఓ పన్నా గం పన్నారు. ప్రజలు ఆటోలు కొనుగోలు చేసే ముందు సరైన జాగ్రత్తలు పాటించాలని ఎస్పి పలు సూచనలు చేశారు. మం గళవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఎస్పీ అఖిల్ మహా జన్ విలేకరులతో మాట్లాడు తూ ఆటో దొంగల వివరాలను వెల్లడించారు.

**నిందితుల వివరాలు.**

ఎ-1 యూసఫ్ (జైపూర్) ప్రస్తు తం ఆదిలాబాద్ కెఆర్ కె కాల నీ



(2)(పరారీలో ఉన్నాడు)

ఎ-2. సయ్యద్ (పరారీలో ఉన్నాడు)

ఎ-3. షారుక్ ఫటాన్ ట్రాక్టర్ డ్రైవర్, ఆదిలాబాద్ లోని రవీంద్ర నగర్ కాలనీ,

ఎ-4. అల్తాఫ్ ఖాన్, ఆదిలాబా ద్ లోని రవీంద్ర నగర్ కాలనీ.

ఎ-5. షేక్ కయ్యూమ్ , వ్యవ సాయం.నార్నూర్ మండలం నాగల్ కొండ గ్రామం.

ఎ-6. అఫ్సర్ భేగ్, ఆటో డ్రైవ ర్, నార్నూర్ మండలం నాగల్ కొండ గ్రామం.

ఎ-7. అసద్ ఖాన్, మెసన్ గోండ్ వర్ష, మాహెూర్ తాలూ కా, నాందేడ్ జిల్లా మహారాష్ట్ర.ల పై కేసు నమోదు అయినట్లు ఎస్పి వివరించారు. ఇందులో నుంచి షారుక్ పటాన్, అల్తాఫ్ ఖాన్,షేక్ కయ్యూమ్, అఫ్సర్ భేగ్, అసద్ ఖాన్ లు మంగ ళవారం ఆదిలాబాద్ లోని రాంపూర్ బైపాస్ వద్ద అరెస్టు అయినట్లు వివరించారు. వీరి పై క్రైం నం.134/2025, యు/ఎస్: 303 (2), 318 (4) బి ఎన్ ఎస్ ఆఫ్ ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్టు చెప్పారు.

వివరాలలో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహించే సమయంలో నింది తుడు షారుక్ పఠాన్ ఆదిలా బాద్ లో దొంగలించ బడిన ఆటో (%ూ 01 ఖూ% 0832) తో అనుమానస్పదంగా పట్టుబ డ్డాడని, అతనిని విచారించగా ఏడుగురు ముఠా సభ్యులు అందరూ కలిసి హైదరాబాద్, ఆదిలాబాద్ లో ఆటోలను దొం గలించి వాటి వాహన నంబర్ లు, ఇంజన్ నంబర్ లు, చేసిన నంబర్లు మార్చి వాటి స్థానంలో కొత్త నఖిలీ నంబర్లు ముద్రించి అమ్మడానికి సిద్ధంగా ఉన్న స మయంలో జిల్లా పోలీసులు వారిని పట్టుకొని కేసును చేదిం చారని ఎస్పీ తెలిపారు.షారుక్ ఫఠాన్ ను విచారించిన సంద ర్భంలో నిందితుడు అల్తాఫ్ ఖా న్ వద్దకు తీసుకువెళ్లగా అక్క డ షేక్ ఖయ్యూం, 15 ఆటోలు వీరిద్దరి వద్ద లభ్యమయ్యాయ ని తెలియజేశారు. తదుపరి వీ రందరూ అప్సర్ బేగ్, అసద్ ఖాన్ ఇంటి వద్దకు తీసుకు వె ళ్ళగా వారి వద్ద 11 ఆటోలు లభ్యమయ్యాయని తెలియ జే శారు. వీరిపై హైదరాబాద్ కమి షనరేట్ పరిధిలో దాదాపు 6 కే సులు నమోదు అయి ఉన్నా యని తెలిపారు. ఈ ఐదుగురు ప్రధాన నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్న ఎ1 యూసఫ్, ఎ2 సయ్యద్ ల పథకం ప్రకా రం ఆటోలను హైదరాబాద్ పరి సర ప్రాంతాలలో దొంగలించి వాటిని ఇక్కడికి తీసుకువచ్చి అమ్మడానికి సిద్ధంగా ఉంచిన ట్లు తెలిపారు. ప్రధాన నిందితు లను పట్టుకోవడంలో జిల్లాలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి త్వరలో వారిని పట్టుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, దొంగలను పట్టు కోవడంలో జిల్లా పోలీసు యం త్రాంగం ముందు ఉంటుందని జిల్లా ప్రజలకు ప్రశాంత వాతా వరణం కల్పిస్తుందని తెలిపా రు. మొత్తం వీరందరి వద్ద 27 ఆటోలను స్వాధీనం చేసుకు న్నట్లు,వీటి విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు 27 లక్షల వరకు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగలను పట్టుకోవ డంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కే ఫణిందర్, సిసి ఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎ స్సై ముజాహిద్, సిసిఎస్ సి బ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణిధర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై స య్యద్ ముజాహిద్, రూరల్ పోలీసు, సిసిఎస్ పోలీస్ సి బ్బంది పాల్గొన్నారు.

**స్వాధీనం చేసుకున్న ఆటోల పలు రిజిస్ట్రేషన్ నంబర్లు**

1) TS 32 T 4233
2) TS01UC 0278
3) TS34TA7252
4) TS05UA1802
5) TS01UA0832
6) TS01UA4368
7) TS01UA6807
8) TS16UA1615
9) TS01UB0730
10) MH26AC2669
11) TS15UA6047
12) TS01UA0884
13) TS01UA3391
14) TS15UA6047
15) TS19T 4390
16) TS 34 TA 7252

ఎస్పీ వివరించారు.

ఇంకా ఇతర బండ్ల నంబర్లు తెలియాల్సి ఉందని అన్నారు.

**ప్రజలకు సూచన:**

ఎవరైనా పాత వాహనాలను అమ్మడానికి వచ్చినపుడు ఆ వాహనం యొక్క ఒరిజినల్ ఆర్ సి ని చూసి దానిలో ఉన్న ఆర్ సి నంబరు, చస్సిస్ నంబ రు, ఇంజిన్ నంబరు లను సరి చూసుకొని అమ్మేవారు వాహ న యజమాని అని దృవీకరిం చుకున్న తర్వాత మాత్రమే వా హనాలు కొనాలని,వాహనాల ఒరిజినల్ పేపర్స్ లేకుండా కొ న కూడదని, దొంగిలించిన వా హనాలను కొంటి, కొన్నవారు ఆర్థికంగా నష్టపోవడం తో పా టు క్రిమినల్ కేసులు ఎదురు కోవలిసిరావచ్చు అని ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ తెలిపారు.